ఆధ్యాత్మిక అమృతవాహిని

# శ్రీ రామకృష్ణ ప్రభ

ఏప్రిల్ 2016
₹10



## జగదానంద కారక
## జయ జానకీ ప్రాణనాయక

## సుబోధ

**భక్తుడు:** మహాశయా! కామానికి, కామనకు ఉన్న వ్యత్యాసం ఏమిటి?

**శ్రీరామకృష్ణులు :** కామం చెట్టు వేరు లాంటిది; కామనలు కొమ్మలు, ఆకులు. కామక్రోధలోభాది అరిషడ్వర్గం అడుగంటా నశించదు. అందుచేత వాటిని భగవంతుని వైపుకు మరలించాలి. కామన ఉంచుకోగోరితే, లోభం ఉంచుకోగోరితే, భగవంతుని పట్ల భక్తి కావాలనే కామన ఉంచుకో, ఆయన్ను పొందాలనే లోభం ఉంచుకో. నీకు మదం కలిగితే, అహంకారం జనిస్తే 'నేను భగవంతుడి దాసుడను, భగవంతుని బిడ్డను' అనే మదం రానివ్వు.

మనస్సును సంపూర్ణంగా భగవంతునికి అర్పించకుంటే ఆయన దర్శనం కలుగదు. కామినీ కాంచనాలలో మనస్సు వృథాగా ఖర్చు అయిపోతుంది.



భోగం ఉండే పక్షంలో యోగం తగ్గిపోతుంది. భోగమంటే దుఃఖాలలో మ్రగ్గిపోవడమే. గ్రద్ద ముక్కున చేప ఉన్నంత వరకు వేలాది కాకులు దాన్ని చుట్టుముట్టాయి; ముక్కున చేపతో గ్రద్ద ఏ దిశలో ఎగిరినా కాకులు కా కా అని అరుస్తూ దానిని వెన్నంటాయి. యాదృచ్ఛికంగా గ్రద్ద ముక్కు నుండి చేప క్రింద పడిపోయింది. అంతే, కాకులు చేపను వెన్నంటాయి, గ్రద్దను విస్మరించాయి.

చేప అంటే భోగవస్తువు; కాకులు అంటే కోరికలు. ఎక్కడయితే భోగం ఉంటుందో అక్కడ కోరికలు ఉంటాయి. భోగాలను త్యజిస్తేనే ప్రశాంతత.

సంసారంలో ఉండు, అదే సమయంలో తల మీద కుండను కూడా స్థిరంగా ఉంచుకో. అంటే మనస్సులో భగవంతుణ్ణి సుస్థిరంగా నిలుపు. స్త్రీలు రోకలితో అటుకులు దంచుతారు. ఒకామె రోకలి వేస్తూ ఉంటుంది, మరొకామె అటుకులను చేత్తో తోస్తూ ఉంటుంది. అదే సమయంలో రోకలి చేతి మీద పడకుండా అప్రమత్తంగా ఉంటుంది. వీటికి తోడు బిడ్డకు పాలు పడుతుంది, మరో చేత్తో నానిన వడ్లను కుండలోవేసి వేయిస్తూ ఉంటుంది. అంతేకాదు, ఖాతాదారులతో 'నువ్వు ఇంత బాకీ ఉన్నావు, చెల్లించు' అంటూ ఉంటుంది.

ఈ విధంగా మనస్సును భగవంతునిపై లగ్నం చేసి, సంసారంలో అనేక కర్తవ్యాలను నిర్వర్తించవచ్చు. కానీ అభ్యాసం ఉండాలి. అప్రమత్తంగా ఉండాలి. అటువంటప్పుడే రెండింటిపైనా మనస్సును నిలిపి జీవించవచ్చు. ❖

**శ్రీరామకృష్ణ ప్రభ**
రామకృష్ణ మఠం, దోమల్‌గూడ, హైదరాబాద్-500 029
ఫోన్: 040-27667799, సెల్: 8801849494
E-mail : sriramakrishnaprabha@gmail.com
నిర్వాహక సంపాదకులు: స్వామి జ్ఞానదానంద

సంపాదకులు: స్వామి పరిజ్ఞేయానంద



ఆధ్యాత్మిక అమృతవాహిని

శ్రీ రామకృష్ణ ప్రభ

సంపుటం: 73 సంచిక: 4 ఏప్రిల్ 2016

## ప్రార్థన

**భవాబ్ధిపోతరూపకం హ్యశేష దేహకల్పితం ।**
**గుణాకరం కృపాకరం భజేహ రామ మద్వయమ్ ॥**

భవసాగరాన్ని దాటించడంలో నావ లాంటివాడు, కల్పిత దేహధారుడు, సుగుణాల రాముడు, దయాస్వరూపుడు, సత్తాస్వరూపుడైన శ్రీరాముని భజించుచున్నాను.

– శ్రీరామాష్టకమ్

# సూక్తి సౌరభం

**భద్రం కృతం కృతం మౌనమ్**
**కోకిలైర్జల దాగమే ।**
**దర్దురా యత్ర వక్తారః**
**తత్ర మౌనమ్ హి శోభనమ్ ॥**

"వానాకాలం రాకతో కప్పల హోరు పెరుగుతుంది. అప్పుడు కోకిల మౌనం వహిస్తుంది. కప్పల బెక బెకలకే ప్రాధాన్యమున్న చోట మౌనం వహించడమే శ్రేయస్కరం".

**ఒకని చెరుతు మంచు యుల్లమందెంతురు**
**తమకు గలుగు చేటు తామెరుగక**
**తమ్ము జెరుచు వాడు దైవంబు కాడొకో!**
**విశ్వదాభిరామ వినుర వేమ!**

"ఓ వేమా! ఇతరులకు హాని చేయాలనుకుంటే, తమకే హాని కలుగుతుందని తెలియనివాడు మూర్ఖుడు. ఒకరిని చెరపాలనుకున్నవారిని, దేవుడే చెరుపుతాడు."



# శ్రీరామకృష్ణ ప్రభ శాశ్వత నిధి





ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పంచి పెట్టేందుకు 'శ్రీరామకృష్ణ ప్రభ' కృషి చేస్తోంది. నిధుల కొరత లేకుండా ఈ జ్ఞానయజ్ఞం నిరంతరాయంగా సాగేందుకు 'శ్రీ రామకృష్ణ ప్రభ శాశ్వతనిధి'కి ధన దానం చేసి ప్రోత్సహించాల్సిందిగా కోరుతున్నాం. దాతల పేర్లు పత్రికలో ప్రచురిస్తాం.

| | | |
|---|---|---|
| **మహారాజ పోషకులు......** | రూ. | 10,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు. |
| **రాజ పోషకులు............** | రూ. | 5,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు. |
| **పోషకులు.................** | రూ. | 1,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు. |

| | దాతపేరు | ఊరు | రూ. |
|---|---|---|---|
| మహారాజ పోషకులు : | శ్రీ ప్రణీత్ మల్లవరపు, | 6వ ఫేజ్, కె.పి.హెచ్.బి., కూకట్‌పల్లి, హైదరాబాద్ | 10,116 |
| మహారాజ పోషకులు : | శ్రీ సత్యనారాయణ పోలూరు, | శ్రీనివాస నగర్(తూర్పు), హైదరాబాద్ | 10,000 |
| మహారాజ పోషకులు : | శ్రీమతి వీరలక్ష్మి, | ఎన్జీఓస్ కాలనీ, అక్కయ్యపాలెం, విశాఖపట్నం | 10,000 |
| రాజ పోషకులు : | శ్రీ బి.సి. భీమలింగప్ప, | సాయి నగర్, అనంతపురం | 5,100 |
| రాజ పోషకులు : | శ్రీ బాడిశ శ్రీనివాసరావు, | ఎద్దుమైలారం, మెదక్ జిల్లా | 5,000 |
| రాజ పోషకులు : | ఒక భక్తుడు, | వరంగల్ (వారి తల్లితండ్రులు కీ॥శే॥ దాసరి మల్లయ్య & వీరమ్మ గార్ల జ్ఞాపకార్థం) | 5,000 |
| రాజ పోషకులు : | శ్రీ కాలవల సుందరరాజుల శెట్టి, | పీలేరు, చిత్తూరు జిల్లా | 5,000 |
| రాజ పోషకులు : | శ్రీ కె. కె. ఎస్. స్వామి, | అగ్రహారం, ఏలూరు, ప.గో. జిల్లా | 5,000 |
| రాజ పోషకులు : | డా॥ పి. విజయ కుమార్ చౌదరి, | వెంకటరాయపురం, తణుకు, ప.గో. జిల్లా | 5,000 |
| పోషకులు : | శ్రీ శంకర రఘునాథ పున్నయ్య, | సనత్ నగర్, హైదరాబాద్ | 1,500 |
| పోషకులు : | శ్రీ చింతల అప్పలస్వామి, | కశింకోట, విశాఖపట్నం జిల్లా | 1,500 |
| పోషకులు : | శ్రీ శింగంరెడ్డి ప్రదీప్ రెడ్డి, | ప్రొద్దుటూరు (నాన్నమ్మ, తాతయ్యలు కీ॥శే॥ బాలవెంకటరెడ్డి & వెంకట లక్ష్మమ్మ గార్ల జ్ఞాపకార్థం) | 1,116 |
| పోషకులు : | ప్రొఫెసర్ ఎన్.ఎస్.మూర్తి శర్మ, | పి&టి కాలనీ, గాంధీ నగర్, హైదరాబాద్ | 1,116 |
| పోషకులు : | శ్రీ జి. దోకారెడ్డి & శ్రీమతి అరంజ్యోతమ్మ, | నెహ్రూ నగర్, కర్నూలు | 1,100 |
| పోషకులు : | శ్రీ గిన్ని బ్రహ్మానంద రెడ్డి, | మాగనూరు, మహబూబ్ నగర్ జిల్లా | 1,000 |
| పోషకులు : | శ్రీ గబ్బెట రామస్వామి, | ఇల్లంతకుంట, జమ్మికుంట, కరీంనగర్ జిల్లా (భార్య కీ॥శే॥ ప్రమీలగారి జ్ఞాపకార్థం) | 1,000 |



## ఉగాది శుభాకాంక్షలు

'శ్రీరామకృష్ణ ప్రభ' పాఠకులకు, రచయితలకు, రచయిత్రులకు, ఏజెంట్లకు, ప్రకటనకర్తలకు, దాతలకు, శ్రేయోభిలాషులకు శ్రీదుర్ముఖినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. *- సంపాదకులు*



| **చందా వివరాలు** | | భారతదేశంలో | విదేశాలకు |
|---|---|---|---|
| విడి ప్రతి | : | ₹ 10 | - |
| సంవత్సర చందా | : | ₹ 100 | ₹ 1,500 |
| మూడు సంవత్సరాలకు | : | ₹ 280 | ₹ 4,500 |
| ఐదు సంవత్సరాలకు | : | ₹ 450 | ₹ 7,500 |
| ఇరవై సంవత్సరాలకు | : | ₹ 1,500 | ₹ 22,000 |

**గమనిక:** డిమాండ్ డ్రాఫ్ట్, మనియార్డర్లలో Ramakrishna Math, Hyderabad అని వ్రాయాలి.

**పంపవలసిన చిరునామా:** Sri Ramakrishna Prabha, Ramakrishna Math, Domalguda, Hyderabad - 500 029.

చందాను ఆన్‌లైన్ http://rkmath.org/srkp ద్వారా చెల్లించవచ్చు.

## లోపలి పేజీల్లో...


6 సంపాదకీయం
రామాయణం సుగుణాలయం

8 గోరుముద్ద
విశ్వాసమే బలం

9 శుభప్రదం

10 పలికెడిది భాగవతం
భగవత్సేవే ఘనం!

13 రామకృష్ణ భక్తి సూత్రాలు

15 రాజీవ నేత్రాయ రాఘవాయ నమో

16 పరమపదానికి రాజమార్గం
బ్రహ్మచర్యం - అలౌకికశక్తి

18 పరిప్రశ్న

19 మహర్షి సన్నిధిలో మరో శబరి

20 దైవభావంతో దైనందిన విధులు

21 ధీరవాణి
కార్యసిద్ధికి కఠోర పరిశ్రమ

22 జగమంతా రామమయం!

24 'నేను' కాదు 'నీవు'

26 క్షమ... కరుణ

27 స్పందించిన హృదయాలు

28 కూరిమి విరసంబైన...

30 మీకు తెలుసా?
పుస్తకం హస్తభూషణం

32 ఉద్వేగం

33 విలువల బాటలో జీవనయానం

35 ఒక కథ చెబుతా...
దారి చూపిన దేవుడు!

36 భగవద్గీత - సద్గుణ సుధ
అభ్యుదయ మార్గం

37 జీవనోద్యానంలో మానవతా పరిమళాలు
మృదువైన మందలింపు

38 బొమ్మల కథ
పదవీ అహంకారం పతన హేతువు!

41 రామభక్తి రాజ్యానికి రారాజు


ఈ సంచికలోని రచయిత(త్రు)ల అభిప్రాయాలు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గానీ, హైదరాబాద్ రామకృష్ణ మఠం గానీ వాటికి బాధ్యత వహించజాలరు. - సంపాదకులు

### శ్రీరామకృష్ణ ప్రభ చందాదారులకు విన్నపం

ప్రియ పాఠకులారా!

- 'శ్రీరామకృష్ణ ప్రభ' పత్రిక కవరు మీద చిరునామాకు పైన మీ చందా నంబరు, కుడి వైపున మీ చందా గడువు ముగిసే నెల ఉంటాయి. మీ చందా గడువు పూర్తయ్యే నెలకు ముందుగానే సొమ్మును చెల్లించి చందాను పునరుద్ధరించుకోండి.
- మీ ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటిలో తప్పనిసరిగా చందా నంబరు పేర్కొనాల్సిందిగా మనవి.
- మీ చిరునామా మారిన పక్షంలో 7వ తేదీ లోగా మాకు తెలియపరచినట్లయితే, వచ్చే నెల సంచిక నుండి మీ కొత్త చిరునామాకు పంపబడును.
- ప్రతీ నెల 26 లేదా 27వ తేదీల్లో పత్రిక పోస్ట్ అవుతుంది. మీకు పత్రిక 15వ తేదీ లోపుగా చేరనట్లయితే, వెంటనే మాకు తెలియజేయగలరు.

శ్రీరామకృష్ణ ప్రభ ద్వారా అవిచ్ఛిన్నంగా సేవలు అందించాలన్నదే మా ఆకాంక్ష. అందుకు మీ సహకారం కోరుతూ.... - సర్క్యులేషన్ మేనేజర్


KCP CEMENT
CONCRETE CEMENT
Since 1958

With Best Compliments From
CHAIRMAN & MANAGING DIRECTOR
THE KCP LIMITED
KCP కంపెనీ వారు "శ్రీరామకృష్ణ ప్రభ" మాసపత్రికను
1000 గ్రంథాలయాలకు స్పాన్సర్ చేశారు

KCP Sreshtaa CEMENT
THE NEW GENERATION CEMENT

Cement Marketing Division : Plot No. 10, Gayatri Hills, MP & MLA's Colony, Road No. 10 C, Jubilee Hills, HYDERABAD - 500033.
Tel : 040-2325 3503 to 505, Fax : 2325 3500, Cell : +91 99895 97775 / 9866305145, E-mail : ramakrishna.k@kcp.co.in
Registered Office : No. 2, Dr.P.V.Cherian Crescent, Egmore, CHENNAI - 600 008. Tel : 044 66772668, Fax: 044 66772620, CIN L65991TN1941PLC001128







# రామాయణం సుగుణాలయం

నేడు మన దేశంలో రామాలయం లేని ఊరునిగానీ; రామగాథ తెలియని వ్యక్తినిగానీ; రామరాజ్యాన్ని కొనియాడని పౌరుణ్ణిగానీ కలలోనైనా ఊహించలేం. ఎందుకంటే రాముని వ్యక్తిత్వం సుమనోహరం, రామగాథ సుధాభరితం, రామరాజ్యం సకలజనప్రియం. అందుకే ఎన్నియుగాలైనా నేటికీ రాముణ్ణి మనసారా స్మరిస్తూనే ఉన్నాం; రామగాథను వీనులవిందుగా వింటూనే ఉన్నాం; రామరాజ్యాన్ని కాంక్షిస్తూనే ఉన్నాం.

రామాయణంలో మనం గ్రహించాల్సిన మహాద్భుతమైన విషయం ఏమిటంటే, ఒకరిని మించిన త్యాగశీలురు మరొకరు; ఒకరిని మించిన సద్గుణవంతులు మరొకరు; ఒకరిని మించిన సేవాతత్పరులు మరొకరు; ఒకరిని మించిన ప్రేమస్వరూపులు మరొకరు... ఇలా ప్రతిఒక్కరూ మహోన్నత వ్యక్తిత్వాన్నీ, సత్యధర్మాలనూ ప్రదర్శించడంలో ఒకరితో మరొకరు పోటీపడుతున్నట్లు జీవించారు. మానవజీవిత ఔన్నత్యానికి పరాకాష్ఠగా నిలిచారు.

శ్రీరాముడు రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడానికి అవకాశమున్నా, తండ్రి మాటను శిరసావహించి అరణ్యవాసానికి సిద్ధమయ్యాడు; సీతాదేవి, రామునితోపాటు అరణ్యవాసం చేయాలనే నిబంధనలేవీ లేనప్పటికీ పతి వెంటే పత్ని అని రాముణ్ణి అనుసరించింది; లక్ష్మణుడు అన్నావదినల వెంట అరణ్యాలకు వెళ్ళకపోయినా ఎలాంటి అపనిందలపాలయ్యే అవకాశమే లేదు. అయినప్పటికీ సీతారాములకు సేవ చేయడానికి తల్లినీ, భార్యనీ వదిలి అరణ్యాలకు బయలుదేరాడు; భర్త లక్ష్మణునితో పాటు తాను కూడా వెళితే సీతారాముల సేవకు భంగం వాటిల్లుతుందేమోనని తలచి భర్త ఎడబాటుని భరించింది ఊర్మిళ; నీపై ఎన్నో ఆశలు పెట్టుకున్న నన్ను వదిలిపోతానంటావేమి అని లక్ష్మణుణ్ణి మందలించకుండా సీతారాముల సేవలో తరించమని ఆశీర్వదించి పంపింది తల్లి సుమిత్ర; అన్యాయంగా సంక్రమించిన రాజ్యాధికారం నాకు వద్దని రాముని రాకకోసం ఎదురుచూస్తూ ఓ తపస్విలా పద్నాలుగేళ్ళు జీవించాడు భరతుడు... ఇలా ఒకరిని మించిన త్యాగశీలురు మరొకరని నిరూపించుకున్నారు.

మనం రామాయణం చదువుతున్నప్పుడు, ప్రసంగాలను వింటున్నప్పుడు రాముని ధర్మనిష్ఠకు అబ్బురపడతాం, సీతామాత కష్టాలకు కన్నీరుకారుస్తాం, లక్ష్మణుని సేవానిరతికి జోహార్లు అర్పిస్తాం, భరతుని భక్తికి ముగ్ధులమవుతాం.

ప్రతీ తమ్ముడు తన అన్న రామునిలా ఉండాలనుకుంటాడు. కానీ తాను మాత్రం లక్ష్మణుడిలా వ్యవహరిస్తున్నానా? అని ప్రశ్నించుకోడు; ప్రతీ అన్న తన తమ్ముడు లక్ష్మణునిలా ఉండాలనుకుంటాడు. కానీ తాను మాత్రం రాముడిలా ప్రవర్తిస్తున్నానా? అని ఆలోచించడు; అలాగే ప్రతీ కోడలు తన అత్త ఉత్తమురాలైన కౌసల్యలా ఉండాలని ఆశిస్తుంది. కానీ తాను మాత్రం సీతాదేవిలా ఉంటున్నానా? అని విశ్లేషించుకోదు. ప్రతీ అత్త తన కోడలు గుణవంతురాలైన సీతాదేవిలా ఉండాలను కుంటుంది. కానీ తాను మాత్రం కౌసల్యలా ఉంటున్నానా? అని అంతశ్శోధన చేసుకోదు.

ఇప్పుడు మన సమస్యల్లా అవతలి వ్యక్తిలో మార్పురావాలను కుంటామేగానీ మనలో ఎంత మార్పు వచ్చిందో ఆలోచించం. అందరూ రామునిలా ఉండాలని ఆశిస్తాం. కానీ మనం మాత్రం రావణునిలా ప్రవర్తిస్తాం. నేడు మన వ్యక్తిగత సమస్యలకూ, కుటుంబ సమస్యలకూ, సామాజిక సమస్యలకూ ముఖ్యకారణం రామాయణం ప్రబోధించిన త్యాగం, ప్రేమ, సేవ, సచ్ఛీలం, నిస్స్వార్థం అనే ఆదర్శాలు కేవలం రామాయణ ప్రసంగాలకూ, రామాయణ టీవీ ధారావాహికలకూ పరిమితమైపోవడం వల్లనే! అదే రామగాథ మన మస్తిష్కంలో ముద్రపడితే, మన హృదయతెరపై వీక్షించగలిగితే మన జీవితమంతా రామమయమే! కుటుంబమంతా అనురాగమయమే! సమాజమంతా ఆనందమయమే!

**జీవితమంతా రామమయం:** ఆంజనేయస్వామి సీతామాతను అన్వేషిస్తూ లంకానగరం చేరుకున్నాడు. నగరమంతా వెదకి చివరకు అశోకవనంలో ఒక చెట్టు కొమ్మ మీద కూర్చున్నాడు. ఆ చెట్టు క్రింద దివ్యకాంతితో ప్రకాశిస్తున్న ఓ స్త్రీమూర్తిని చూసి ఆమెయే సీతామాత అని గుర్తించాడు. అంతలో అక్కడకు రావణాసురుడు వచ్చి సీతమ్మను ఎన్నోవిధాల భయపెట్టసాగాడు, ఎన్నోవిధాలుగా దూషించసాగాడు, ఎన్నోవిధాలుగా ప్రలోభపరచ

సాగాడు. రాక్షసస్త్రీలు ఆమెను హింసించసాగారు. ఇలాంటి విషమపరిస్థితుల్లో కూడా ధైర్యంగా సీతమ్మ ఇన్నాళ్ళు ఎలా ఉండగలిగిందోనని హనుమంతుడు ఆశ్చర్యపోయాడు. సీతామాత ఇన్ని కష్టాలను ఎదుర్కొంటూ ధైర్యంగా ఉండడానికి కారణాన్ని వాల్మీకి మహర్షి చెబుతూ... **'తాం దేవీం దీనవదనామ్ అదీనాం భర్తృతేజసా** – రాక్షసుల మధ్య దీనవదనంతో ఉన్న సీతామాత తన భర్త శ్రీరాముని పరాక్రమంపై విశ్వాసం ఉంచడం వల్ల ధైర్యంతో ఉన్నది' అని వివరించాడు.

మనం కూడా సీతామాతలాగ రామచింతనే చాలు, రామనామమే మేలు అని విశ్వసించి జీవితమంతా రామమయంగా మలచుకోగలిగితే ఎలాంటి కష్టాలనైనా ధైర్యంగా ఎదుర్కొనగలుగుతాం.

**కుటుంబమంతా అనురాగమయం :** ఒకసారి విక్రమాదిత్య మహారాజుకి రామాయణంలో అత్యంత ముఖ్యమైన శ్లోకం ఏమిటో తెలుసుకోవాలనే ఉత్సుకత కలిగింది. అందుకు రాజ్యంలోని పండితులందరినీ సమావేశపరిచాడు. మహారాజు అడిగిన ప్రశ్నకు పండితులు ఒక్కొక్కరూ ఒక్కొక్క శ్లోకాన్ని తెలియజేశారు. కానీ మహారాజు సంతృప్తి చెందలేదు. చివరికి మహామంత్రిని పిలిచి 'నా ప్రశ్నకు సరైన సమాధానం తెలుసుకొనే బాధ్యత నీకు అప్పగిస్తున్నాను. నాకు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వకపోతే నిన్ను దేశం నుండి బహిష్కరిస్తాను' అని హెచ్చరించాడు. రాజాజ్ఞ ప్రకారం మహామంత్రి ఎన్నో రాజ్యాలు తిరిగి మహాపండితులను ఎందరినో సంప్రతించాడు. కానీ మహామంత్రికి సంతృప్తికరమైన సమాధానం లభించలేదు. నిరాశకు గురైన ఆయన ఒకరోజు అరణ్యం గుండా వెళుతూ ఒక చెట్టు క్రింద విశ్రమించాడు. ఆ సమయంలో ఒక అద్భుతం జరిగింది... ఆయన కళ్ళముందు ఒక శ్లోకం స్పష్టంగా కనిపించింది. లక్ష్మణుడు రాముడితో అరణ్యవాసానికి బయలుదేరుతూ తల్లి సుమిత్ర వద్దకు వెళ్ళి ఆశీర్వాదం కోరిన సందర్భంలో కుమారునికి సుమిత్ర చేసిన హితబోధే ఆ శ్లోకం *(అయోధ్యాకాండం – 40.9)...*

> **రామం దశరథం విద్ధి మాం విద్ధి జనకాత్మజామ్ ।**
> **అయోధ్యాం అటవీం విద్ధి గచ్ఛ తాత! యథాసుఖమ్ ॥**

'శ్రీరాముణ్ణి నీ తండ్రియైన దశరథునిలాగ, సీతాదేవిని నీ తల్లినైన నన్నుగా, అడవిని అయోధ్యగా భావించు. ఆనందంగా వెళ్ళిరా నాయనా!'

సవతి కొడుకు కోసం సొంత కొడుకు కష్టాలు కొనితెచ్చుకుంటుంటే ఏ తల్లి అయినా అంగీకరిస్తుందా? పైగా అన్నయ్యను తండ్రిలాగ, వదినను తల్లిలాగ భావించి సేవించమని బోధిస్తుందా? పుత్రవాత్సల్యాన్ని మరుగుపరచుకొని అరణ్యాలకు ఆనందంగా వెళ్ళిరమ్మని ఆశీర్వదిస్తుందా? ఇతరులను సుఖపెట్టడం కోసం తాము కష్టాలు అనుభవించేవారు ఉత్తమోత్తములు. అలాంటి కోవకు చెందిన మహోన్నత త్యాగశీలి సుమిత్ర. సుఖసంతోషాలలో ఉన్నప్పుడు అందరూ కలిసిమెలిసి ఉండడం సహజం. కానీ కష్టాలలో కూడా కలిసిమెలిసి ఉండగలగడమే నిజమైన అనుబంధమంటే! సమస్యల్లో ఉన్నప్పుడు పరస్పర సహాయ సహకారాలను అందించుకోవడమే నిజమైన ఆత్మీయతంటే! అలాంటి ఆత్మీయతానురాగాలకు మహోన్నత నిదర్శనంగా నిలిచిన ఆదర్శనీయురాలు సుమిత్ర. ఈ ఆదర్శాన్ని మన జీవితంలో ఏ కొంచెమైనా ఆచరించగలిగితే మన కుటుంబ బాంధవ్యం అనురాగమయమవుతుంది.

> రామరాజ్యంలో అకాల మరణాలు లేవు. దొంగలూ, వంచకులూ లేరు. ప్రజలు తమ శ్రమఫలంతో తృప్తిచెందేవారు. అంతటా ఆనందం వెల్లివిరిసేది.
> – స్వామి వివేకానంద

**సమాజమంతా ఆనందమయం :** రామాయణం అంటే రాముని పయనం. రాముడు ఎలా పయనించాడు? సత్యధర్మాలనే రెండు పాదాలపై రాముని జీవితం కొనసాగింది. అందుకే సత్యధర్మాలతో కూడిన రామునియానమే రామాయణం. రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడానికి తనకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ తండ్రి దశరథుని సత్యనిష్ఠకు భంగం వాటిల్లకూడదని అరణ్యాలకు పయనమయ్యాడు శ్రీరాముడు. భరతుడు ఎన్నివిధాల ప్రాధేయపడినా, కైకేయి తన తప్పును తెలుసుకొని రాముణ్ణి రాజ్యాధికారాన్ని చేపట్టమని ఎన్నివిధాల బ్రతిమాలినా రాముడు అంగీకరించలేదు. అలాగే, రావణ సంహారం జరిగిన తరువాత అయోధ్యకు తిరిగి వచ్చేముందు భరతుడిలో ఏ కొంచెమైనా రాజ్యాధికారంపై ఆశ కలిగినదేమో తెలుసుకోమని రాముడు, హనుమంతుణ్ణి పంపించాడు. ఈ విషయాలన్నింటినీ పరిశీలిస్తే రాముడు సత్యధర్మాలను వీడని పురుషోత్తముడని తెలుస్తుంది. ఆయనలో లవలేశమైనా స్వార్థచింతన ఉన్నట్లయితే రాజ్యపదవిని వదులుకునేవాడు కాడు. అలాగే, మహారాజుగా ప్రజలను సేవించడంలో స్వీయ సుఖాలను, బాంధవ్యాలను, స్వార్థాన్ని త్యజించిన నిష్కామ కర్మయోగి రాముడు.

నేటి సమాజంలో ఆస్తుల కోసం సొంత తల్లీతండ్రి, అన్నాతమ్ముడు, బంధుమిత్రులనే రక్తసంబంధాలను కూడా లెక్కచేయకుండా ప్రాణాలను తీయడానికి వెనుకాడడం లేదంటే మనలో స్వార్థం ఏ స్థాయికి చేరుకుందో, సత్యధర్మాల ఆచరణ ఏ స్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అందరమూ రామరాజ్యాన్ని కాంక్షిస్తున్నామే గానీ రాముని బాటలో పయనించడానికి ఎవ్వరమూ సిద్ధంగా లేము. నిజంగా రామరాజ్యం మరలా రావాలంటే మనమంతా రాముని బాటలో పయనించాలి.

కాబట్టి రామాయణం ప్రబోధించిన వ్యక్తిధర్మాన్నీ, కుటుంబధర్మాన్నీ, సామాజికధర్మాన్నీ ఆచరించగలిగితే మన జీవితం సుగుణాలయం అవుతుంది. సమాజం ఆనందనిలయంగా మారుతుంది. ❖

> మనకు కలిగే సుఖదుఃఖాలు ఇతరుల వలన కలుగుతున్నాయనుకోవడం పొరపాటు. మనం చేసుకొన్న సుకృత దుష్కృతాల వల్లనే సుఖదుఃఖాలు ప్రాప్తిస్తున్నాయి. – రామాయణం

# గోరుముద్ద

– స్వామి సుప్రియానంద

డెబ్బయి ఏళ్ళు దాటిన ఆ వృద్ధురాలికి రాముడే బలం, బలగం. అయితే రామనామ జపమే ఆధారంగా జీవిస్తున్న ఆమె, ఇంటి పక్కన పరమనాస్తికుడైన ఓ వ్యక్తి ఉండేవాడు. అతడు అన్నింటినీ తర్కంతోనే ఆలోచిస్తూ ఉండేవాడు; తన వాదనాపటిమతో ఏ విషయంలోనైనా తనదే పైచేయి ఉండేలా చూసుకునేవాడు. ఎన్నోసార్లు తన తర్కంతో ఆ వృద్ధురాలి రామభక్తికి విఘాతం కలిగించాలని ప్రయత్నించేవాడు. కానీ




ఎన్నడూ ఆమె ముందు ఆయన పప్పులుడకలేదు. ఆ భక్తురాలికి మాత్రం ఉదయం లేచింది మొదలు 'రామా! రామా!' అని బిగ్గరగా రామనామాన్ని వల్లించుకుంటూ ఆ ధ్యానంలోనే ఉండడం అలవాటుగా మారిపోయింది. 'నిర్బలునికి బలం ఆ రాముడే' అన్న ప్రగాఢ విశ్వాసం ఆమె మనస్సు నిండా ఉండేది. ఆమె విశ్వాసానికి తగ్గట్లు రోజూ ఆమెకు ఎవరో ఒకరు బయట నుంచి భోజనం తెచ్చి ఇస్తూ ఉండేవారు. అయితే ఆ నాస్తికుడికి ఇదంతా విడ్డూరంగా తోచేది.

ఇలా ఉండగా, ఒకరోజు కుండపోత వర్షం కురవసాగింది. ఆ వృద్ధ భక్తురాలు యథావిధిగా రామనామాన్ని జపిస్తూనే ఉంది. మధ్యాహ్నం దాటిపోతోంది; కుంభవృష్టితో ఆ రోజు ఎవరూ ఆమెకు భోజనం తీసుకురాలేకపోయారు. అయినా ఆ ధ్యాసే లేకుండా తన ఆనందంలో తాను ఓలలాడుతూనే ఉంది. ఆ పక్కింటి నాస్తికుడు ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని ఎలాగైనా ఆమెను రామభక్తి నుండి మరల్చాలనుకున్నాడు. ఓ పళ్ళెంలో భోజనం పట్టుకొని ఆమె ఇంట్లోకి వెళ్ళాడు. "చూశావా అవ్వా! ఓ పక్క భోరున వర్షం. నువ్వేమో 'రామా! రామా!' అంటూ నీ మానాన నీవు పాడుకుంటున్నావు! కానీ నీ రాముడు భోజనం కూడా పంపలేకపోయాడు. ఇప్పటికైనా ఆ జపం మానుకో!" అంటూ భోజనపళ్ళెంను ఆమె ముందుంచాడు. ఆ మాటలు వినగానే ఆ వృద్ధురాలు అతడికి నమస్కరిస్తూ ఆనందబాష్పాలతో 'నా రాముడు ఎంత దయామయుడు! ఇంత వర్షంలో కూడా, చివరకు ఓ నాస్తికుడి ద్వారా భోజనం పంపించి నా ఆకలి తీరుస్తున్నాడు' అంటూ పరవశురాలైపోయింది. ఆ నాస్తికుడు ఆమె విశ్వాసబలాన్ని చూసి ఖంగుతిన్నాడు. ఆ భక్తురాలి నమ్మకం ముందు తన తర్కం తృణప్రాయమేనని అర్థం చేసుకున్నాడు.

ఇలా ఎన్నోసార్లు తర్కానికి, విశ్వాసానికి మధ్య జరిగే సంఘర్షణలో 'తర్కం' తెల్లబోవడం సర్వసాధారణమే! అయితే 'రీజనింగ్' రోజులేలుతున్న ప్రస్తుత సమాజంలో 'విశ్వాసం' అంటే చాలామంది వెటకారంగా భావిస్తూ ఉంటారు. దేనినీ ఓ పట్టాన నమ్మరు. వాదనలో గెలిచేదే సత్యమనుకుంటారు. ఇలాంటి సంఘటనే మహాత్మాగాంధీ జీవితంలోనూ సంభవించింది. ఒకసారి ఒక నాస్తికుడు మహాత్మాగాంధీతో "నేను నా వాదనతో భగవంతుడు లేడని నిరూపిస్తాను. మీరు అప్పుడైనా అంగీకరిస్తారా?" అని సవాలు విసిరాడు. అప్పుడు గాంధీజీ "మీరు మీ వాదనాపటిమతో దేవుడు లేడని నిరూపించవచ్చు. నేను నా వాదనతో భగవంతుడున్నాడని మిమ్మల్ని నమ్మించ లేకపోవచ్చు. అప్పుడు నేను ఓటమిని అంగీకరిస్తానేమోగానీ, భగవంతుడిపై నా విశ్వాసాన్ని మాత్రం కోల్పోను" అన్నారట. అదీ విశ్వాసానికున్న బలం.

అందుకే శ్రీరామకృష్ణులు 'భగవంతుని శక్తిపై సంపూర్ణ విశ్వాసం కలగనంతవరకు వాదోపవాదాలలోనే సమయాన్ని వృథా చేస్తాం. ఒక్కసారి దైవానుభూతి కలగగానే వాదాలు, తర్కాలు అణగిపోతాయి' అని అంటారు. కాబట్టి వాదోపవాదాలను కట్టిపెట్టి, ఆ దైవానుభూతిని చవిచూసిన మహాత్ముల నుండి స్ఫూర్తిపొంది మన జీవితాలను తరింపజేసుకోవడానికి ప్రయత్నించడమే మన కర్తవ్యం. ❖

## పండుగలు - పర్వదినాలు

### ఏప్రిల్ - 2016

| | | |
|---|---|---|
| 03 | ఆదివారం | : ఏకాదశి |
| 08 | శుక్రవారం | : ఉగాది |
| 15 | శుక్రవారం | : శ్రీరామనవమి |
| 17 | ఆదివారం | : ఏకాదశి |

### మే - 2016

| | | |
|---|---|---|
| 09 | సోమవారం | : అక్షయతృతీయ, సింహాచల చందనోత్సవం |
| 10 | మంగళవారం | : శ్రీరామానుజాచార్య జయంతి |
| 11 | బుధవారం | : ఆదిశంకరాచార్య జయంతి |
| 20 | శుక్రవారం | : నృసింహ జయంతి |
| 21 | శనివారం | : బుద్ధ పూర్ణిమ |
| 31 | మంగళవారం | : హనుమజ్జయంతి |



# శుభప్రదం

– ఆర్.వి.ఎన్. సుబ్బారావు

ఉగాది పండుగనాడు పిన్నా పెద్దా తేడా లేకుండా అందరం ఉత్సాహంగా ఈ పండుగ జరుపుకుంటాం. ఉగాది అంటే ఏమిటి? దాని వివరాలేమిటి? 'యుగాది' – అంటే యుగానికి ఆది(మొదలు) కాస్తా 'ఉగాది' అయింది. ఒకప్పుడు 'యుగం' అనేదాన్నే కాలానికి పరిమితిగా భావించేవారట! అందుకే, వైశాఖ శుద్ధ తృతీయనాడు కృతయుగం; కార్తీక శుద్ధ నవమినాడు త్రేతాయుగం; భాద్రపద బహుళ త్రయోదశిన ద్వాపర యుగం; మాఘ బహుళ అమావాస్య రోజు కలియుగం మొదలైనట్లు మన ప్రాచీనులు పేర్కొన్నారు.

ఇంతకీ ఈ యుగాలు ఎలా ఏర్పడుతున్నాయి, వాటిని ఎలా నిర్ణయిస్తున్నారు అని మరో సందేహం వస్తుంది. గ్రహాలకు కొన్ని నక్షత్రాలతో నిర్ణీత సంబంధం కలిగినప్పుడు ఈ యుగాలు ఏర్పడతాయి. మరో మాటలో చెప్పాలంటే, యుగాదులు వస్తున్నట్లు పురాణ ప్రమాణాలు చెబుతున్నాయి. కానీ, కాలక్రమంలో కొత్త సంవత్సరం ప్రారంభమవడాన్ని 'ఉగాది'గా అభివర్ణించడం వాడుకలోకి వచ్చింది.

**ఎవరిది ఏ మానం? :** సూర్యుణ్ణి, చంద్రుణ్ణి, బృహస్పతిని ఆధారంగా చేసుకొని కాలాన్ని గణించడం అనూచానంగా వస్తోంది. కొందరు చంద్రుణ్ణి అనుసరిస్తే, మరి కొందరు సూర్య గమనాన్ని ఆధారంగా చేసుకున్నారు. ఇంకొందరు బృహస్పతిని బట్టి కాలాన్ని లెక్కించారు. మన తెలుగువాళ్ళు చంద్రుణ్ణి అనుసరిస్తారు.

చంద్రుణ్ణి అనుసరించి 'చాంద్రమానాన్ని' తెలుగువాళ్ళు పాటించినట్లే తమిళనాడు, కేరళ తదితర ప్రాంతాలవారు సూర్యుణ్ణి ప్రమాణంగా తీసుకొని 'సౌరమానం', గుజరాత్, రాజస్థాన్ మొదలైన ప్రాంతాలవారు బృహస్పతికి సంబంధించిన 'బార్హస్పత్యమానం' అనుసరిస్తున్నారు.

**చైత్రమాసారంభమే ఉగాది! :** ఉగాదినే 'సంవత్సరాది'గా పాటిస్తున్నాం. చాంద్రమానం ప్రకారం ప్రతీ చైత్ర శుద్ధ పాడ్యమితో కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. 'ఋతూనాం కుసుమాకరః' అని వసంత ఋతువును అంటారు. వసంతం చైత్రమాసంతోనే ప్రారంభం అవుతుంది.

ఈ వసంతకాలంలోనే ప్రకృతిలో నవచైతన్యం మొదలవుతుంది. ఉత్తరాయణ పుణ్యకాలాన్ని కూడా చైత్రమాసం నుంచే లెక్కిస్తారు. వీటన్నింటిని బట్టి, చైత్రమాసమే 'ఉగాది' (యుగానికి ఆది) అనీ, అదే 'సంవత్సరాది' అనీ పెద్దలు తీర్మానించారు.

**శాస్త్రజ్ఞుల తీర్మానం :** కాలగతిని లెక్కించడానికి చంద్రుని గమనాన్ని అనుసరించడం సులభమైన విధానం. అందువల్ల, చైత్రమాసంలో కూడా శుద్ధ పాడ్యమినే, అంటే చంద్రుడి కళలు వృద్ధి చెందడం మొదలయ్యే సమయమే 'ఉగాది' అని కమలాకరభట్టు ప్రతిపాదించారు. చైత్రశుద్ధ పాడ్యమినాడే సూర్యుడు భూమధ్యరేఖగుండా పయనిస్తాడు.

కాబట్టి, చైత్రశుద్ధ పాడ్యమినే ఉగాదిగా, సంవత్సరాదిగా భాస్కరాచార్యులవారు నిర్ధరించారు. సృష్టి ఆదిలో సూర్యోదయం ఈ చైత్రశుద్ధ పాడ్యమినాడే జరిగిందని ప్రమాణాలతో సహా హేమాద్రి నిరూపించారు. ఆ రోజునే పండుగగా ప్రకటించి, పండుగ జరుపుకొనే విధానాన్ని కూడా తెలియపరచారు.

అగ్నిని పూజించే పార్సీ దేశస్థుల సంవత్సరాదియైన 'నౌరోజ్' కూడా చైత్ర శుద్ధ పాడ్యమికి సమీపంలోనే వస్తుంది. దీన్నిబట్టి ఉగాది ప్రామాణికత, ప్రాచీనతలు రూఢి అవుతున్నాయి.

సౌరమాన, బార్హస్పత్యమానాలను పాటించేవారు కూడా వేదవిహిత కర్మలను ఆచరించడానికి చాంద్రమానాన్నే అనుసరిస్తుంటారు. ఇదే ఉగాది విశిష్టతను తెలుపుతోంది. చాంద్రమానాన్ని గురించిన ప్రస్తావన మనకు మహాభారతంలో కూడా కనబడుతోంది. పాండవుల వనవాసం, అజ్ఞాతవాసాల గడువు ఉత్తర గోగ్రహణం నాటికే పూర్తి అయినదనీ, అందుకే అర్జునుడు ప్రత్యక్షంగా వీరవిహారం చేస్తున్నాడనీ భీష్ముడు చెప్పడం చూడవచ్చు.



(మిగతా 12వ పేజీలో...)

తల్లి, తండ్రి, గురువు - ఈ ముగ్గురూ ముల్లోకాలకు ప్రతినిధులు. వీరికి శుశ్రూషలు చేసినట్లయితే ముల్లోకాలలోని సమస్త దేవతలనూ ఆరాధించిన ఫలం లభిస్తుంది. - రామాయణం

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Sri+Ramakrishna+Prabha+April+2016

* * *